క్లుప్తంగా

నేడు గురుద్వారా ఆలయం ప్రారంభం

చిట్యాల : పట్టణంలోని భువనగిరి రోడ్డులో నూతనంగా నిర్మించిన గురుద్వారా ఆలయాన్ని శుక్రవారం ప్రారంభించనున్నట్లు ఆలయ నిర్వాహకుడు సంత్‌సింగ్ జీ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి సిక్కు మత గురువులు రానున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను గురువారం నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశం విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై వినూత్న ప్రదర్శన



కరపత్రాలు అందిస్తున్న ప్రభాకర్

మునుగోడు : యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు వినూత్న పద్ధతిలో ప్రచారం చేశారు. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలంలోని గోరంట్ల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ తన వినూత్న వేషధారణతో మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను కరపత్రాల ద్వారా వివరిస్తున్నారు. ఈ విషయం తెలిసిన ఎస్‌ఐ ఇరుగు రవి ప్రభాకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

చెక్కులు అందజేత

చండూరు : మండలంలో 20మంది బాధితులకు మంజూరైన రూ.10లక్షల 30వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మార్కెట్ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు గురువారం స్థానికంగా బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు పడసనబోయిన యాదయ్య, మేకల వెంకట్, బొమ్మరగోని సైదులు, మాజీ ఎంపీటీసీ బొమ్మరగోని యాదయ్య, తుమ్మలపల్లి దేవాలయ మాజీ చైర్మన్ క్రిష్ణారెడ్డి, నాయకులు రమణారెడ్డి, ఆంజనేయులు, సత్తయ్య, శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

చండూరు : మండల రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో సబ్సిడీపై అందించనున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మవెంకన్న గురువారం తెలిపారు. సంఘంలో జీలుగ విత్తనాలు 30కేజీల బ్యాగ్ రూ.2137, జనుము 40కేజీల బ్యాగ్ రూ.2510, బీపీటీ వడ్లు 25కేజీల బ్యాగ్ రూ.1075 సబ్సిడీ పోను అందజేస్తున్నట్లు, కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు, పట్టాదార్ పాస్‌బుక్‌తో వచ్చి తీసుకెళ్లాలని ఆమె కోరారు.

అనంతరామశర్మకు నివాళి



అనంతరామ శర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ : పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు, సీపీఎం నాయకుడు అనంతరామశర్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు బండా శ్రీశైలం, సయ్యద్ హాశం, సీహెచ్ లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, పుచ్చకాయలు నర్సిరెడ్డి, గంజి మురళీధర్, సైదులు, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, ఖమ్మంపాటి శంకర్, ఆకారపు నరేష్, మన్నెం భిక్షం, కోట్ల అశోక్‌రెడ్డి, గాద నరసింహ, మధుసూదన్‌రెడ్డి, రవీంద్రకుమార్ పాల్గొన్నారు.

కళాశాలలపై ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

నల్లగొండ : ప్రభుత్వం ఇంటర్మీడియట్ గురుకులాలు ఎత్తివేయాలనే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ గురువారం కోరారు. రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 12గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలు ఉన్నాయని, వాటిని ప్రభుత్వం ఎత్తివేస్తే ఊరుకోమన్నారు. ఉపసంహరణ నిర్ణయం వెనక్కు తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వం 12ఎస్సీ గురుకుల జూనియర్ కళాశాలల మూసివేత నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున గురువారం డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు లేరనే సాకుతో జూనియర్ కళాశాలలు మూసివేయాలని నిర్ణయించడం హేయమైన చర్య అని అన్నారు. కళాశాలలను మూసివేయడంతో పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఈ నిర్ణయం ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు.

మంచినీళ్లివ్వండి మహాప్రభో..

- నీరులేక రెండు నెలలుగా ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు
- రెండు రోజలకోసారి ట్యాంకర్లతో సరఫరా
- గ్రామపంచాయతీలో వేధిస్తున్న నిధుల కొరత
- గత సంవత్సరం తీసుకున్న అద్దె బోర్లకు చెల్లించని బకాయిలు



ట్యాంకర్ వద్ద నీళ్లు పట్టుకుంటున్న కాలనీవాసులు



బోరును పరిశీలిస్తున్న జియాలజిస్టు

చండూరు : గుక్కెడు మంచినీళ్లు ఇప్పించండి మహాప్రభో అంటూ ఎదురుచూస్తున్నారు మండలంలోని గుండ్రపల్లి గ్రామ ప్రజలు. రోజు వచ్చే ఆ నాలుగు బిందెల మిషన్ భగీరథ నీటి కోసం ఎప్పుడొస్తాయో అని పడిగాపులు కాస్తున్నారు. తీవ్రమైన ఎండలకు నీరు లేక ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నారు. గ్రామంలో సుమారు 100కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు. గ్రామంలో వేసిన బోర్లు ఎండిపోవడంతో నీటి సమస్య తీవ్రమైంది. ఈ నేపథ్యంలో సమస్య తీవ్రతను గమనించిన అధికారులు రెండు రోజులు భగీరథ నీటిని ఉదయం, సాయంత్రం సరఫరా చేశారు. మరో రెండు రోజులు గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా కాలనీలో సరఫరా చేశారు. కానీ సమస్య శాశ్వత పరిష్కారానికి మాత్రం చర్యలు చేపట్టడం లేదు. అదేమిటని ప్రశ్నిస్తే గ్రామపంచాయతీలో నిధులు లేవనే సాకును చూపుతున్నారు అధికారులు.

అడుగంటిన భూగర్భజలాలు..

మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో జియాలజిస్టుల సలహాతో ఓ బోర్ వేయించి, పాత బోర్‌ను ఫ్లెషింగ్ చేయించినా ఉపయోగం లేకుండా పోయింది. గ్రామంలో భూగర్భజలాలు ప్రమాదకరంగా పడిపోవడంతో బోర్లు వేసినా ఉపయోగం లేకుండా పోతుందని జియాలజిస్టులు పేర్కొంటున్నారు. గ్రామంలో ప్రతిరోజు ఉదయం వచ్చే 3లేదా 4బిందెల మిషన్‌భగీరథ నీటితో రోజు మొత్తం సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని గ్రామస్తుల వాపోతున్నారు. స్థోమత కలిగిన ఒకరిద్దరు దగ్గర్లో ఉన్న బోర్ల నుంచి స్వంతంగా ఇళ్లలోకి పైపులు ఏర్పాటు చేసుకుని ఇంట్లోని ట్యాంకులను నింపుకుంటున్నారు. మిగిలిన వారు వారానికోసారి రైతుల బోర్ల వద్దకు వెళ్లి అక్కడే స్నానాలు, బట్టలు ఉతుకోవాల్సిన దుస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ సమస్యను అధికారులకు చెప్పుకుందామంటే నిధుల కొరతతో వారు గ్రామాల వైపు చూడకుండా ముఖం చాటేస్తున్నారు. మండలం మొత్తానికి కలిపి రూ.18లక్షలు మంజూరైతే గ్రామానికి 40వేల దాకా కేటాయించారు. వాటితో చిన్నచిన్న మరమ్మతులు తప్ప ఏం చేయగలం అనేది అధికారుల వాదన. కనీసం అద్దెబోర్లు తీసుకోవాలనుకున్నా గత సంవత్సరం తీసుకున్న 3అద్దెబోర్లకు ఇప్పటి వరకు బిల్లు చెల్లించలేదు. ఆ రైతులు కూడా ఆఫీసుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. ఆ అద్దెబోర్లకు గ్రామపంచాయతీల బోర్లకు పైపులైను అనుసంధానం చేసి ఉంది. పెండింగ్ బిల్లులు ఇస్తే వారు నీటి సరఫరా చేయడానికి సుముఖంగా ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

రెండు నెలలుగా ఇబ్బందులు పడుతున్నాం



"మాకు నీరు రాక 2నెలలు దాటుతుంది. ఎవరూ పట్టించుకుంటలేరు. సాగర్ నీళ్లు 2లేదా 3 బిందెలు వస్తాయి అవే మాకు మళ్లా రేపటి దాకా ఆధారం. ఇళ్ల నీరు పెట్టి బోరు రైతుకు పోయినసారి పైసలు ఇప్పటికీ ఇయ్యలేదంట, అందుకని వారు నీళ్ల గ్రామానికి మలుపుతలేరు. వెంటనే నీళ్లు ఇప్పించాలి. – మహేశ్వరం నర్సమ్మ, గుండ్రపల్లి

పైసలిస్తేనే నీళ్లు పెడతాం



"పోయిన సంవత్సరం గ్రామానికి నీరు పెట్టిన పైసలకు తిప్పితిప్పి సంపుతుర్రు. మండలాఫీసులు, కలెక్టర్ ఆఫీస్ దాకా పోయినం. నాకొచ్చే పైసలన్నీ వాటి కోసం తిరిగిన కిరాయిలకే అయిపోయ్యాయి. పైసలు ఇస్తే మళ్లీ నీళ్లు పెడతానికి సిద్ధంగానే ఉన్నం. ఊరోళ్ల గోస పడుతుర్రు. నీళ్లు ఆపితేనన్న ఇస్తరని ముగ్గురం ఆపినం. – కారింగు ఇస్తారి, అద్దెబోరు రైతు

త్వరలోనే అద్దె బోరుకు కనెక్షన్ ఇస్తాం

"గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం. అద్దె బోరు ఇవ్వడానికి ఒప్పుకోకపోతే తహసీల్దార్ గారి ద్వారా మాట్లాడించి ఒప్పించాం. ఒకట్రెండు రోజుల్లో కనెక్షన్ ఇప్పిస్తాం. అద్దె బోర్ల బిల్లులు కూడా త్వరలోనే వస్తాయి. ప్రభుత్వం రాగానే పూర్తిగా చెల్లిస్తాం. – రాజు, పంచాయతీ కార్యదర్శి

నంబాల ఎన్‌కౌంటర్‌పై విచారణ జరిపించాలి



నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నకిరేకల్ : సీపీఐ మావోయిస్టు జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావు బూటకపు ఎన్‌కౌంటర్‌పై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరుతూ గురువారం పట్టణంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నల్లబ్యానర్, నల్లజెండాతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకుడు ఎం.డేవిడ్‌కుమార్, జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడారు. బూటకపు హత్య కాబడిన 28మందిలో ఆదివాసీ ప్రజలు, మావోయిస్టు సభ్యులు, నేతలు ఉన్నారని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ఆదివాసీలను, మావోయిస్టు సానుభూతిపరులను హత్య చేశారని అన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో అటవి సంపదను ఇతర దేశాలకు తరలిచండంతో భాగంగా ఆదానీ, అంబానీలకు మూకుమ్మడిగా అడవిని కట్టబెడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, పీవైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మామిడోజు వెంకటేశ్వర్లు, బీవీచారి, నాయకులు గద్దపాటి శంకర్, నర్సింహ, గజ్జి రవి, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

మధుసూదన్‌రెడ్డి కుటుంబానికి పరామర్శ

మునుగోడు : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన సీఎం సమీప బంధువు వెదిర మధుసూదన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గురువారం గ్రామానికి వెళ్లి మధుసూదన్‌రెడ్డి కుమారులైన మెఘారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విజయందర్‌రెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మందుల సత్యం, నాయకులు మారగోని అంజయ్యగౌడ్, మేకల శ్రీనివాస్‌రెడ్డి, పోలగొని సైదులుగౌడ్, మాదగొని పరమేష్, పగిళ్ల సతీష్, సురేందర్ తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

భాగ్యరెడ్డివర్మకు ఘన నివాళులు



మర్రిగూడ : భాగ్యరెడ్డివర్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు

మర్రిగూడ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆది ఆంధ్ర వ్యవస్థాపకుడు, అహింసావాది భాగ్యరెడ్డివర్మ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీటీ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనునాయక్, ఆర్‌ఐ పాండురంగారెడ్డి పాల్గొన్నారు.



చండూరు : పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది

చండూరు : పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో తెలంగాణ వైతాళికుడు మదిరి భాగ్యారెడ్డివర్మ 134వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పరమేష్, సీనియర్ అసిస్టెంట్ సరిత, సిబ్బంది శివారెడ్డి, సుధీర్, శివ తదితరులు పాల్గొన్నారు.

వీరజవాన్‌కు నివాళి

మర్రిగూడ : భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన కాల్పుల సమయంలో వీర మరణం పొందిన ముడావత్ మురళీనాయక్ చిత్రపటానికి గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో లచ్చిరాం, వెంకట్‌కుమార్‌నాయక్, శ్రీరామ్, విశల్, రమేష్‌నాయక్, నాగయ్య పాల్గొన్నారు.

జీవ వైవిధ్యాన్ని కాపాడాలి



మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

మర్రిగూడ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి జీవ వైవిధ్యాన్ని కాపాడాలని ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్స్ ఉదావత్ లచ్చిరాం, ఐతరాజు నాగయ్య, రజనీకాంత్, శ్రీను, స్వప్న, నాగేంద్ర, కరీం, నాయకులు ఎన్.శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవం



బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న నాయకులు

చండూరు : మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బొడ్రాయి వద్ద గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, మాజీ ఎంపీపీ, మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల వెంకన్న, తోకల చంద్రకళ, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ దోటి సుజాతవెంకన్న, అనంతరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

బోర్ మోటార్ ఏర్పాటు

మర్రిగూడ : మండల కేంద్రంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో అందజేసిన బోర్ మోటార్‌ను మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య ఆధ్వర్యంలో గురువారం బిగించారు. నీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యేకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.చినమునయ్య, మాజీ సర్పంచ్ మాస నీలిమాచంద్రశేఖర్, కార్యదర్శి యూసుఫ్, పానుగోటి శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

బోధన పద్ధతులు మెరుగుపరుచుకోవాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం



వృత్యంతర శిక్షణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు బోధన పద్ధతులను మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. పట్టణంలోని జెడ్పీ హైస్కూల్, బాలికల స్కూల్‌లో మూడు రోజుల పాటు నకిరేకల్, కేతేపల్లి, శాలిగౌరారం మండలాల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఎస్జీటీ, ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎంలకు వృత్యంతర శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గురువారం ఎమ్మెల్యే ఈ శిక్షణ కేంద్రాలను సందర్శించి వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా ప్రతి ఉపాధ్యాయుడు తమ బోధన పద్ధతులు మెరుగుపరుచుకుంటూ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. ఉపాధ్యాయులకు ఏరకమైన ఇబ్బంది కలిగినా, పాఠశాల స్థాయిలో ఏమైనా అవసరాలు ఉన్నా తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, ఆయా మండలాల ఎంఈఓలు మేకల నాగయ్య, సైదులు, రాజేంద్రప్రసాద్, కౌన్సిలర్లు గాజుల సుకన్య, యాసారపు లక్ష్మీవెంకన్న, పన్నాల పావనిశ్రీనివాస్‌రెడ్డి, రిసోర్స్ పర్సన్లు రమణారావు, నవీన్‌రెడ్డి, బాలాజీ, శేషగిరి, వెంకన్న, శ్రీలత, సైదులు, గోవర్ధన్ పాల్గొన్నారు.

కళాశాల నిర్వహణకు భవనాల పరిశీలన



భవనాలను పరిశీలిస్తున్న నల్లగొండ ఆర్డీఓ

తిప్పర్తి : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి గురువారం భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలానికి నూతనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు అయ్యిందన్నారు. ఈ సందర్భంగా నూతన భవనాల నిర్మాణానికి సమయం పడుతున్న నేపథ్యంలో అప్పటి దాకా తాత్కాలికంగా జూనియర్ కళాశాల నిర్వహణకు మండల కేంద్రంలో భవనాలు పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ పరుశురాం, ఎంఈఓ నర్సింహానాయక్, ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి, ప్రిన్సిపల్ రాజశేఖర్, ఆర్‌ఐ ద్రోనార్జున, తదితరులు ఉన్నారు.

ప్రతిఘటనోద్యమ నేత జెన్ను స్ఫూర్తితో ఉద్యమించాలి



జనార్దన్ స్మారకస్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నకిరేకల్ : ప్రతిఘటనోద్యమ నేత జలగం జనార్దన్ (జెన్ను) స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఎం.డేవిడ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్‌లో జెన్ను 4వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్థూపం వద్ద నివాళులర్పించి మాట్లాడారు. 40ఏళ్లుగా జెన్ను పీడిత ప్రజల విముక్తి కోసం విప్లవోద్యమంలో పనిచేసి, అనేక నిర్బంధాలను, దాడులను జైలు జీవితాలను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ఆయన మరణం, విప్లవోద్యమాలకు, పౌర, ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరనిలోటన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇందూరు సాగర్, జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి, గజ్జి రవి, పుట్ట సత్తయ్య, పజ్జూరు ఉపేంద్ర, బొంగరాల నర్సింహ, బీవీ చారి, మామిడి వెంకటేశ్వర్లు, బీరెడ్డి సత్తిరెడ్డి, ఏమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బూరుగు సత్తయ్య, సిలివేరు జానయ్య, అంబటి వెంకన్న, అంజనేయులు, గద్దపాటి శంకర్, దేవయ్య, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఈ పాస్' యంత్రాలను ఉపయోగించుకోవాలి



ఈ పాస్ యంత్రాలను అందజేస్తున్న జానిమియా

నార్కట్‌పల్లి : ప్రభుత్వం అందించే ఈ పాస్ యంత్రాలను ఎరువుల డీలర్లు వినియోగించుకోవాలని నకిరేకల్ ఇన్‌చార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకుడు మహ్మద్ జానిమియా కోరారు. గురువారం స్థానిక రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోరమాండల్ కంపెనీ సౌజన్యంతో నార్కట్‌పల్లి, చిట్యాల, కట్టంగూర్, శాలిగౌరారం, మునుగోడు మండలాల రిటైల్ ఎరువుల డీలర్లతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డీలర్లు ఎప్పటికప్పుడు రైతుల ఆధార్‌తో ఈ పాస్ యంత్రంలో రైతుల విక్రయించిన ఎరువులను నమోదు చేయాలన్నారు. దీంతో కేంద్రం నిర్వహించే ఫర్టిలైజర్స్ మేనేజ్‌మెంట్ సిస్టం పోర్టల్‌లో ఎరువుల నిల్వల పారదర్శకతతో రాష్ట్రానికి సకాలంలో ఎరువులు వస్తాయన్నారు. సమావేశంలో ఆయా మండలాల వ్యవసాయ అధికారులు గౌతమ్, గిరిబాబు, పద్మజ, కోరమాండల్ కంపెనీ సెల్స్ అధికారి సతీష్, డీలర్లు తదితరులున్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



నకిరేకల్ : కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం



శాలిగౌరారం : హనుమాన్ జయంతిలో పాల్గొని అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నకిరేకల్ : పట్టణంలోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో ఆలయ వార్షికోత్సవం, హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి కల్యాణం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని పూజలు చేసి మాట్లాడారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, ఆలయ గౌరవ అధ్యక్షుడు గజ్జల సూర్యప్రకాష్, చైర్మన్ కోటగిరి శ్రీనివాస్, కౌన్సిలర్లు, ఆలయ ప్రతినిధులు రఘునాథ్, అంతయ్య, కందాల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలో హనుమాన్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఎస్‌జి కొత్తపల్లిలోని ప్రసిద్ధ ఆంజనేయస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయ ఆవరణలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సంకటి లింగయ్య, శంకర్, శ్రీను, నిమ్మల మధు పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలో పలు వార్డుల్లో హనుమాన్ జయంతి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక హనుమాన్ నగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం అభిషేకం, యజ్ఞం చేశారు. బండారు శంకర్ దంపతుల సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, యజ్ఞంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మణ్‌రావు, భైరగోని రాజయ్య, బండారు ప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

తులసీనగర్ భక్తాంజనేయస్వామి ఆలయంలో..

తులసీనగర్ భక్తాంజనేయ స్వామి ఆలయంలో తమలపాకులతో పూజా హోమం, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి సిరిప్రగడ శ్రీనివాస్‌శర్మ, సిరిప్రగడ కిరణ్‌కుమార్‌శర్మ, భాస్కర్‌శర్మ పాల్గొన్నారు.

మారుతీ మందిరంలో..

పట్టణంలోని ముషంపల్లి రోడ్డు మారుతీ మందిరంలో హనుమాన్ జయంతిని నిర్వహించారు.

ఆలయంలో అన్నదానం

మునుగోడు : మండలంలోని పులిపలుపులలో శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఆ దేవాలయ అధ్యక్షుడు ముంగి ధనుంజయ్యగౌడ్ అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ముంగి చంద్రకళ, బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, నరేందర్‌గౌడ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని వట్టిపల్లి పరిధిలోని బట్లపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి విగ్రహ దాత, రిటైర్డ్ ఉపాధ్యాయుడు వంగూరి శ్యాంసుందర్ సుజాత దంపతుల ఆధ్వర్యంలో అభిషేకం, హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పూజారి లోక వెంకటశర్మ, పానుగోటి విజయరామారావు, పందుల యాదయ్య, మిర్యాల రఘురాములు, పందుల రాములు, కొడాల అల్వాల్‌రెడ్డి, కొంపల్లి నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

చిట్యాల : పట్టణంలోని శ్రీ భక్తాంజనేయస్వామి విగ్రహం వద్ద గురువారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుండ్రాంపల్లి ఆలయంలో గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ కుంభం పద్మభాషయ్య అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.



రామగిరి(నల్లగొండ) : మారుతి మందిరంలో..

నార్కట్‌పల్లి : హనుమాన్ జయంతి ఉత్సవాలను మండలంలోని ఆంజనేయస్వామి దేవాలయాల్లో, శాపల్లిలోని శ్రీకమలాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం బండారు శ్రీను గీత దంపతులు అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, జెరిపోతుల భరత్ నాగశ్రీ ఉన్నారు.

కేతేపల్లి : మండలంలోని భీమారం, చీకటిగూడెం, కొర్లపహాడ్, కేతేపల్లి తదితర గ్రామాలలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొర్లపహాడ్‌లోని ఆంజనేయస్వామి దేవాలయంలో టీపీసీసీ నేత దైదా రవీందర్ పాల్గొని పూజలు చేశారు. వేడుకల్లో జేజయ్య, వడ్డె వీరారెడ్డి, జోగిరెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.



రామగిరి(నల్లగొండ) : హనుమాన్ నగర్‌లో పాల్గొన్న భూపాల్‌రెడ్డి, వర్షిత్‌రెడ్డి నాయకులు



నార్కట్‌పల్లి : పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



మర్రిగూడ : ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు